విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 7 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-






# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

- తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి
- ఈఆర్‌సి నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం
- మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు
- కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు
- వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి
- జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

ప్రజా స్వేచ్ఛ--హైదరాబాద్,

విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో -మిగతా 2 లో





# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

హైదరాబాద్, తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు -మిగతా 2 లో



# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

- పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం
- సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

ప్రజా స్వేచ్ఛ--హైదరాబాద్,

విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో -మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్


- 8 మంది మావోయిస్టుల మృతి

- ఒక జవాన్ కూడా..

రాయ్ పూర్ :

బిజెపి పాలిత ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల పరంపర సాగిపోతోంది. తాజాగా నారాయణ్‌పూర్ జిల్లా -మిగతా 2 లో

# రుణమాఫీ ఎట్లా?



- కష్టమే గానీ.. అసాధ్యమైతే కాదు.. ప్రభుత్వ వర్గాల కసరత్తు
- రూ.35 వేల కోట్లలో ఏడాదికి రూ.7 వేల కోట్ల చెల్లింపులు
- ఈ మేరకు బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు
- భూములను తనఖాపెట్టి నిధులను సమకూర్చుకునే యోచన
- బాండ్ల రూపంలో ఆర్బీఐ వద్ద రుణాలకు ప్రయత్నం

ప్రజా స్వేచ్ఛ--హైదరాబాద్,

'కష్టమేగానీ.. అసాధ్యమైతే కాదు ' ముఖ్యమంత్రి రేవంత్ ప్రతిష్టాత్మకంగా చెబుతున్న రైతు రుణమాఫీపై అధికార వర్గాల అభిప్రాయమిది. ఆరు నూరైనా ఆగస్టు 15లోగా రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసి తీరతామంటూ సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సుమారు రూ.35 వేల కోట్లు కావాలంటూ ఆర్థిక శాఖ లెక్కలేసింది. ఆ మేరకు నిధుల సమీకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకోసం ఉన్న అన్ని మార్గాలనూ అన్వేషించాలంటూ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సైతం దీనిపై సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. 'రైతు పాసుబుక్కులో రుణం సున్నా అని -మిగతా 2 లో

# ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్



- పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచిన ప్రభుత్వం
- లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల..వెంటనే అమల్లోకి ఆదేశాలు

ప్రజా స్వేచ్ఛ--బెంగళూరు,

వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్ ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై -మిగతా 2 లో



# 18న వారణాసిలో మోడీ పర్యటన

-కిసాన్ సమ్మాన్ నిధులు అదేరోజు విడుదల

-కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి

ప్రజా స్వేచ్ఛ--న్యూఢిల్లీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో -మిగతా 2 లో

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

(మొదటి తరువాయి)

ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది. నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడింది. మొత్తమ్మీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్లపైచిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్.ఇ.ఆర్.సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చు. ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే, పరిగణనలోకి తీసుకోకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను మీకు తెలియజేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

(మొదటి తరువాయి)

పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పె అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్ లో వక్ఫ్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకేట్లు కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్టానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్ధేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటిసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి సూచించారు.

# రుణమాఫీ ఎట్లా?

(మొదటి తరువాయి)

చూపించాలి.. వారికి బ్యాంకుల నుంచి వేధింపులు ఉండొద్దు'%'%' అనే పద్ధతుల్లో బ్యాంకర్లతో రేవంత్ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. తద్వారా రాజకీయంగా రైతుల్లో తమకు మంచి మైలేజ్ వస్తుదని సీఎం అంచనా వేస్తున్నారు. అలా చేస్తే తమ వెసులుబాటునుబట్టి ఏడాదికి కొంత మేర దశల వారీగా రూ.35 వేల కోట్లను చెల్లిస్తామంటూ బ్యాంకులకు హామీ ఇచ్చే విధంగా ఉన్నతాధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ఏడాదికి రూ.7 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.35 వేల కోట్లను చెల్లించేలా బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలనే ఆలోచనలో సర్కారు ఉన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ సర్కారు 2018 ముందస్తు ఎన్నికలకు ముందు రూ.లక్ష వరకూ ఉన్న రుణాలను మాఫీ చేసింది. అయితే ఏకకాలంలో కాకుండా నాలుగు దశల్లో (విడతకు రూ.25 వేల చొప్పున) మాఫీ చేయటం వల్ల రైతులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. మొదటి విడత తర్వాత రెండో విడత చెల్లించేలోపు మిగిలున్న రూ.75 వేల అప్పుపై రైతుకు వడ్డీ మీద వడ్డీ పడింది. ఈ రకంగా నాలుగు విడతల నాటికి 'రుణాలు మాఫీ' అయ్యాయని అనిపించినప్పటికీ వడ్డీ మాత్రం అలాగే మిగిలిపోయింది. ఈ భారానికి తోడు మొత్తం అప్పు తీరిస్తేనే కొత్త రుణాలను ఇస్తామంటూ బ్యాంకులు పేచీ పెట్టటంతో అన్నదాతకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో కేసీఆర్ సర్కారు మాదిరిగా



కాకుండా రుణమాఫీని ఏకకాలంలో చేసి తీరతామనీ, అది కూడా రూ.2 లక్షల వరకూ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే ఇక్కడ నిధుల సమీకరణ అన్నది సర్కారుకు అతి పెద్ద సవాల్‌గా మారనున్నది. ఇందుకోసం బ్యాంకర్లను ఒప్పించేందుకు వీలుగా ఆర్థిక శాఖకు సీఎం స్పష్టమైన సంకేతాలనిచ్చారు. ముఖ్యంగా ఆర్బీఐ వద్ద ప్రభుత్వ బాండ్లను అమ్మకానికి పెట్టటం ద్వారా సర్కారు నెలకు రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకూ నిధులను పోగేసుకుంటున్నది. ఇతరత్రా మార్గాల ద్వారా నెలకు రూ.15 వేల కోట్ల దాకా ప్రభుత్వానికి రాబడులు వస్తున్నాయి. వీటిలో సింహభాగం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, భత్యాలు, అలవెన్సులు, కార్యాలయాల నిర్వహణకే పోతోంది. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ నిధుల సమీకరణకు 'రెండు మార్గాల'పై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వీటిలో ఒకటి బ్యాంకులను ఒప్పించి, మెప్పించి, ఏడాదికింత చొప్పున చెల్లిస్తామంటూ అంగీకరింపజేయటం. రెండోది హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజ్‌గిరి జిల్లాల చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద కుదువ పెట్టటం. ఇందుకోసం ఇప్పటికే తెలంగాణ ఇండిస్టీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) సేకరించిన (ల్యాండ్ బ్యాంక్) భూముల్లోంచి కొన్నింటిని వినియోగించుకునేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లోని 760 ఎకరాల భూమిని కూడా గుర్తించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. తద్వారా రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకూ సమకూర్చుకోవచ్చనే అంచనాతో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

## తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

(మొదటి తరువాయి)

జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

కుతుల్, ఫరస్ భేడ, దంతెవాడ, కొడతమెట్ట అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిదిమంది మావోయిస్టులు, ఒక జవాను చనిపోయారు. మరో ముగ్గురికి గాయాలైనట్టు సమాచారం. కాల్పుల తీవ్రతను బట్టి చూస్తే భారీగానే మావోయిస్టులు చనిపోయి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 12 నుంచి అబుజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్‌ను చేపట్టటానికి భద్రతా బలగాలు రంగంలోకి దిగాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. జవాన్ నితేశ్ చనిపోగా, అయెక్క(27), కైలాశ్ నేతమ్ (33), లెఖ్రామ్ నేతమ్ (28)లకు గాయాలైనట్టు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి

## ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

(మొదటి తరువాయి)

అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషిన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500-2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజిల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ అందుకున్న 'అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్'.. నోటిఫికేషన్‌కు అనుగుణంగా పెట్రో రేట్లను సవరించినట్లు వెల్లడించింది.

## 18న వారణాసిలో మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు. కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్ధిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

## బిసి మహిళల సంయమనాన్ని
# చేతగాని వారిగా భావించకూడదు !

**-చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించకుంటే బాగుండదు ?**

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య గారు మాట్లాడుత బీసీ బిల్లులో 33% మహిళలకు రిజర్వేషన్లు ఆమోదించగా అందులో 50 శాతం బీసీ మహిళలకు కేటాయించాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్వతంత్ర భారత దేశంలో బీసీ కులాల పురుష సమాజాన్ని వెట్టిచాకిరికి బానిసతనానికి ఉపయోగించుకుంటూ అగ్రవర్ణాలు అన్ని విధాలా దోపిడీ చేస్తున్నాయి అని అన్నారు రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా బీసీ కులాల వారు ఎదగకుండా అగ్రవర్ణాల వారు అనగ ద్రొక్కుతూ వస్తున్నారనీ ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖలలో అన్నింటిలోనూ అగ్రవర్ణాలకు సంబంధించిన ఉద్యోగస్తులే విధులు నిర్వహిస్తున్నారనీ బీసీ కులాల వారికి ఏ శాఖలోనూ ఏ రంగంలోనూ సరైన ప్రాతినిధ్యము లభించడం లేదనీ ఇది చూస్తూ బీసీ మహిళా సమాజం ఊరుకునే పరిస్థితి నుండి ఉగ్రరూపం దాల్చే పరిస్థితికి వచ్చిందనీ ఇక ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులాల పురుష సమాజానికి మహిళా సమాజానికి సరైన జవాబుదారితనం చూపించకుంటే సహించే పరిస్థితి బీసీ మహిళా లోకంలో లేదనీ అలేఖ్య అన్నారు వచ్చే పార్లమెంటు సమావేశాల్లో 24వ తేదీన ప్రారంభం కానున్న సమావేశాల్లో బిసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా



హైకోర్టు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య గారు బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘము రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

గత ఏడాది ఆమోదించిన 33% మహిళా బిల్లులో సవరణ చేసి బిసి మహిళలకు స్థానం కల్పించాలని అధికారికంగా పదవులు చేపట్టడానికి అవకాశం కలిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇంకెంతో కాలం ఓపిక పట్టే పరిస్థితి బీసీ సమాజంలో నశించిపోయిందనీ ఇక రాష్ట్రాల్లో జరిగే శాసనసభ ఎన్నికలలో కూడా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు 50% కల్పిస్తూ మహిళా బిల్లులో ఆమోదించిన 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం అందులో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని అన్నారు 543 మంది పార్లమెంటు సభ్యులు లోక్సభలో ఉన్నందున 33 శాతం అనగా కనీసం 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావలసి ఉన్నదనీ కానీ మొన్నటి ఎన్నికలలో పార్టీలు ఏ ఒక్క పార్టీ కూడా సరైన నిష్పత్తిలో మహిళలకు టిక్కెట్లు ఇవ్వలేదనీ గెలిపించుకునే ప్రయత్నం చేయలేదనీ నామ్ కే వాస్తిగా సమర్థులైన కొంతమంది మహిళా నాయకులకు టికెట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ అదే మహిళా రిజర్వేషన్ ఉన్నట్టయితే 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా గెలిచేవారనీ ఆ 170 మందిలో 50% బీసీ మహిళలు అన్నప్పుడు 85 మంది బీసి మహిళలు కూడా పార్లమెంటు సభ్యులుగా లోక్సభలో ప్రవేశించేవారనీ అలేఖ్య గారు అన్నారు ఈ విధంగా తప్పించుకుంటూ తిరిగితే బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వము సరైన రుచి చూడవలసిందేనని హెచ్చరిస్తున్నామనీ అన్నారుఈ పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీమతి తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి గారు మరియు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులపై రివ్యూ చేసిన ఎంపీడీఓ నిరంజన్ వలీ





ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉపాధి హామీ పనులపైన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ సిబ్బందితో శనివారం రోజు ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ రివ్యూ చేసి పనుల పురోగతిని సమీక్షించారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించాలని మొక్కలు నాటాటానికి గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలని అన్నారు. నాటే మొక్కలు రెండు మీటర్ల సైజులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జులూరు పద్మావతి,ఏపీఓ బి రమేష్ గౌడ్, ఈసీ ఏస్ శ్రీనివాస్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు జే యాదిరెడ్డి, ఏ మల్లేష్ యాదవ్, డి శ్రీశైలం గౌడ్, డి నిర్మల,క్షేత్ర సహాయకులు సుమలత, యాదమ్మ, ధనలక్ష్మి, నర్మద,నాగమణి,రాధిక,రేణుక, సురేష్, ఇస్తారి, స్వామి, మల్లేష్,సత్తిష్, రవిందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల వేధింపులు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.







**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ హన్మకొండ
వృద్ధుల వేధింపులు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మడికొండలోని రైతు వేదిక నందు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం వారి ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులకు హానిని లేదా బాధను కలిగించే ఏమైనా చర్యలను వృద్ధుల మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు అని,వృద్ధుల భద్రత, శ్రేయస్సును పెంచడంలో సహాయపడే వనరులు,సేవలను, వారి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపేలా ప్రపంచాన్ని ప్రోత్సహించడం ఈ అవగాహన దినోత్సవ లక్ష్యం అన్నారు.పెద్దవారి వేధింపులు శారీరక, మానసిక లేదా భావోద్వేగ, లైంగిక, ఆర్థిక దుర్వినియోగం వంటి వివిధ రూపాలను తీసుకోవచ్చు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా, అనేక దేశాలలో వృద్ధుల దుర్వినియోగ కేసుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేయబడిందన్నారు.వనరుల పరిమితుల కారణంగా వారి అవసరాలు పూర్తిగా తీర్చలేకపోవచ్చు.ప్రపంచంలో ఉన్న వృద్ధులలో అత్యధికులు తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు.జనాభా వృద్ధాప్యం ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన సామాజిక పరివర్తనలలో ఒకటిగా మారనుందన్నారు.అనంతరం పోలీస్ శాఖలో పనిచేస్తున్నప్పుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఏ విధంగా కష్టనష్టాలను ఎదుర్కొన్నారో దాని మీద ఒక అభిమాని పాట రూపంలో వివరించాడు. ఎమ్మెల్యే ఆ పాటకి సంతోషించి పాట పాడిన అభిమానికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సహకారం తో వృధులకు గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పీ నరసయ్య, హనుమకొండ సిడిపిఓ మధురిమ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అంగన్వాడి టీచర్స్, మడికొండ సీఐ ప్రతాప్, మెట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ నాయకులు, సీనియర్ సిటిజన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :



హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టవిక్రమార్కని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి చిత్రపటం లడ్డు ప్రసాదన్నీ అందజేశారు.వీరితోపాటు యాదాద్రి ఆలయ ఈవో భాస్కరరావు ఉన్నారు.

# కొత్త డ్రైనేజ్ (మోరిల) కంటే పాత డ్రైనేజ్ (మోరిలే) బెటరా ?

**-తవ్వి వేస్తున్న మోరీలను చూస్తుంటే అట్లే అనిపిస్తుంది**
**-అధికారుల పర్యవేక్షణ లోపమనే అనిపిస్తుంది అంటున్న ప్రజలు**



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజులుగా రోడ్డు ప్రక్కన డ్రైనేజ్(మోరి)పనులు జరుగుతున్న తీరు చూస్తే అధికారుల పర్యవేక్షణ లోపమనే అనిపిస్తుంది. గతంలో మోత్కూర్ మేజర్ గ్రామ పంచాయతీగా వున్నప్పుడు ఉన్నా మోరిని తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తున్న మోరి వెడల్పులో తక్కువగాను లోతులోను తక్కువగాను ఉండడం చూస్తే ఆచర్యానకీ గురికాక తప్పదు. మున్సిపాలిటీలో ఉండే ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న షాపులు కొన్ని కాలనీలా నుండి వచ్చే వర్షపు నీరు ఈ మోరిల నుండే వెళ్లి పెద్ద చెరువులోకి వెళుతుంది. కానీ గతంలో ఉన్న మోరి చిన్నగా ఉండి నీళ్లు వెల్లకపోవడంతో తరుచు ఇబ్బందులు ఎదురుకొన్న ప్రజలు.ఇప్పుడు అదే పాత మోరిని తవ్వి కొత్తగా వేస్తున్నను మోరి చిన్నగా ఉండడంతో వర్షాలు ఎక్కువగా వస్తే ఈ మోరి నుంచి నీళ్లు వెళ్లే పరిస్థితి లేదు. అధికారులు పర్యవేక్షణ చేసి మోరీలను పెద్దగా కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలి

**-విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి
ప్రభుత్వ ప్రతి పాఠశాలలో హాజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి హాజరు శాతం పెంచాలని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని భక్కల్వాడి హై స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసి నా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాఠశాల పరిసరాలను పరిశీలించి మంచి నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు తెలియపరిచిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు అలాగే టెయిలెట్స్





సమస్య ఉన్నట్లుగా ఉపాధ్యాయులు తెలియజేయడంతో సంబంధిత అధికారిని పిలిపించి అతి త్వరలోనే మరమ్మత్తు పనులు చేయాలని సూచించారు అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్ లో కంటే కూడా అత్యధిక నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నారు..కావున విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పేద ఇంటి ఆడపిల్లలకు అండగా తెలంగాణ ప్రభుత్వం





-గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ఖజానా భారీగా దెబ్బతింది....
-రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసింది...
-ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తాం...
-త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారంఅందజేస్తాం...
-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి....

ప్రజా స్వేచ్ఛ-/తొర్రురు

పేద ఇంటి ఆడపిల్లలకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలానికి సంబందించిన 31మంది లబ్ధిదారులకు 31లక్షల 31వేయి 496 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ కాంగ్రెస్ పథకాలే అని అన్నారు.రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తా మన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానా భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు.రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు.త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, యూత్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేరీళ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...



జూన్ 15 ముస్త్యాల -ప్రజా స్వేచ్ఛ-

ఇటీవల అస్వస్థకు గురై చికిత్స పొందుతూ మరణించిన మెరీన్ల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున సిపిఎం ముస్త్యాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో మెరిండ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి కింటల్ బియ్యము, 15 కేజీల వంట నూనెను సహాయం చేయడం జరిగింది. ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని కనీసం గ్రామంలో నివసించడానికి ఇల్లు లేకుండా కిరాయి ఇండ్లలో ఉంటూ పేదరికాన్ని అనుభవిస్తున్నారని ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పిల్లల చదువులు, కుటుంబ పోషణ కోసం ప్రభుత్వం ఆదుకోవాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కుటుంబానికి సిపిఎం గ్రామ శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఈ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రేపాక కుమార్, గుండ్ర రవీందర్, ఎం డి ఏజాస్, కొంగరి కృష్ణమూర్తి, యాడారం బ్రహ్మయ్య,చింతకింది దానెల్, తరిగొప్పుల సహదేవులు, మైసంపల్లి రాహుల్, కర్ణ కంటి నాగరాజు, గుండ్ర చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైయతలాన్ స్విమింగ్, రన్నింగ్,పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానోత్సవం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

తెలంగాణ ట్రైయతలాన్ అసోసియేషన్ ఇండియన్ ట్రైయతలాన్ ఫెడరేషన్ సహకారంతో హైదరాబాద్ లోని జీఎంసీ బలయోగి స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, ట్రైయతలాన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈత,సైకిల్ స్వారీ,పరుగు పందెం పోటీల్లో గెలుపొందిన వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు మెడల్స్ అందజేసి అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసినటువంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం,వెంకటాపురం నందు తేది:20.06.2024 నుండితేది:24.06.2024 వరకు నిర్వహిస్తున్న శ్రీఅలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల,సందర్భంగా శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా గోడ పత్రిక, కరపత్రముల ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవస్థానంకార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్,బాబు,అర్చకులు,సిబ్బంది,గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కొత్త వెంకటేశం,జక్కల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా కు విశేష స్పందన. వేల్పుల విజేత






-నిరుద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు..
-సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు

పినపాక/ప్రజా స్వేచ్ఛ-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ శాఖ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో జాబ్ మేళ ఏర్పాటు చేసి అనేకమంది చదువుకొని నిరుద్యోగులు గా ఉన్న యువతీ యువత జాబ్ మేళలో పాల్గొని వారికి సంబంధించిన అర్హతలు మీద ఉద్యోగాన్న పొందారు. జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ,భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి .మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు ..వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు.అభ్యర్థులు హాజరు కావడం , ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉందిని విజేత వేల్పుల ,జిల్లా ఉపాధి కల్పనాధికారిణి అన్నారు. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది .అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉంది...ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తాం . తక్కువ టైమ్ లో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా , విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు . ఉద్యోగాలు అందుకున్న నిరుద్యోగులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో ఉద్యోగాలకు ఎంతో డబ్బు వెచ్చించి ఉపయోగాలు లేకుండా పోయాయని ఈరోజు ఎంప్లాయిమెంట్ అధికారి విజేత రెండు రోజులుగా ప్రకటనల ద్వారా తెలియజేయడంతో ముందుగానే శనివారం ఐ డి ఓ సి కార్యాలయానికి చేరుకొని ఉద్యోగానికి అర్హత సాధించి ఉద్యోగాలను పొందడం చాలా ఆనందంగా ఉందని ఈ విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి శిక్షణ శాఖ జిల్లా అధికారి వేల్పుల విజేతకు కృతజ్ఞతలు తెలిపారు మాకు ఇలాంటి మంచి అవకాశం వచ్చిన దానిని వినియోగించు కుంటామని మాలాంటి వాళ్ళు అనేకమంది నిరుద్యోగులుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు వారికి కూడా మాలాగా అవకాశం కల్పించాలని మాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ వేల్పుల విజేత కు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లకు స్పందించ వద్దు

-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం


ఎస్ బి ఐ, యూనో అప్లికేషన్స్ ఉపయోగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లను స్పందించి మోస పోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఏ బ్యాంక్ అయినా అప్ డేట్ కోసం వివరాలు అడగవని, మోసపూరిత మెసేజీలలో వచ్చిన లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాగాళ్లు డాటాలో ఉన్న ఫోన్ నంబర్ల అధారంగా మీ అకౌంట్ లో రివార్డ్ నగదు జామ ఆవుతుందని, మీ కేవైసీ అప్డేట్ కాలేదని,మీ ఎస్బీఐ యోనో అకౌంట్ బ్లాక్ అయిందని, అన్ బ్లాక్ కోసం పాన్ కార్డ్ నంబర్ లింకులో నమోదు చేస్తే అప్ డేట్ అవుతుందని మెసేజ్ పంపిస్తూ మోసం చేస్తున్నారని తెలిపారు. మెసేజ్ లకు స్పందించి లింక్



ఓపెన్ చేసిన బాధితుల యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ఎంటర్ చేసున అనంతరం వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడంతో అరవై శాతం అప్ డేట్ అయిందని తర్వాత పాన్ నంబర్ ఎంటర్ చేయగా డెభై శాతం అని చూపిస్తుందని,ఆ తర్వాత మళ్ళీ ఓటిపి రావడంతో ఓటీపీ ఎంటర్ చేయడంతో తొంబై శాతం చూపించి కొద్దిసేపటి తర్వాత వంద శాతం అప్ డేట్ అయినట్టుగా చూపిస్తుందని తెలిపారు. వంద శాతం అప్ డేట్ చూపగానే విడతల వారీగా బాధితుని అకౌంట్ నుంచి నగదు కట్ అయినట్టుగా మెసేజ్ వస్తుందని తెలిపారు. దింతో డబ్బులు పోయినట్లు తేరుకుంటున్న బాధితులు తాము మోసపోయామని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సైబర్నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్క్రైమ్ టోల్ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# రామచంద్రాపురం ఇసుక క్వారీ లో ఏం జరుగుతుంది....?

- ఈసీ పూర్తి అయిపోయినా కూడా ఇసుక తోలకం...
- స్థానిక గిరిజనులతో వాగ్వాదం...
- అసలు ఏం జరుగుతుంది...?
- ప్రమాదాన్ని తలపిస్తున్న విద్యుత్ తీగ...
- గిరిజనుల పొట్టగొడుతున్న గిరిజనేతరులు....
- స్థానిక గిరిజనులతో ఇసుక క్వారీ సిబ్బంది శనివారం రోజు మంతనాలు....



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి / నూగూరు వెంకటాపురం :- మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీ లో ఉన్న ఇసుక క్వారీ లో అడ్డ అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక తోలకాలు జరుగుతున్నాయి గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఇసుక క్వారీ లో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని కాంట్రాక్టర్ హవా నడుస్తొందని, పేరు మాత్రం గిరిజనులది, పెత్తనం మాత్రం కాంట్రాక్టర్ ది. రహదారి కి ఇరుప్రక్కలా కొండలను తలపించే విధంగా ఇసుక మేటలను ఏర్పాటు చేసి ప్రయానికులకు ప్రమాదం గా మారిందని, మరోవైపు విద్యుత్ తీగ కిందనే ఉంచడం ఎంతటి నిర్లక్ష్యం తో ప్రాణాలు కోల్పోవడానికి అవకాశం గా ఉందని, గిరిజనుల కు ఎటువంటి న్యాయం జరగడం లేదని, పెద్ద పెద్ద బారీ యంత్రాలతో గోదారమ్మ కడుపు చీల్చుతున్నారని, అధికారులు మాత్రం నామమాత్రపు తనిఖీలు చేస్తున్నారని పలువురు స్థానిక గిరిజనులు అంటున్నారు, ఈసీ జూన్ 08 వ తారీఖు తో ముగిసిందని, ఐనా కూడా ఇసుక ని డంపింగ్ చేస్తున్నారని స్థానిక ప్రజలు బహిర్గతం గానే అంటున్నారు

ఐనా కూడా అధికారులకు తెలియదా...?

లేక తెలిసిన కూడా తెలియనట్టు గా ఉన్నారా...?

ఈ ఇసుక క్వారీ పై తక్షణమే అధికారులు పర్యవేక్షణ చేసి గిరిజనులకు న్యాయం చేయాలని పత్రిక ముఖం గా కోరుకుంటున్నారు.

## సంగెం మండల ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం



ప్రజా స్వేచ్ఛ- /సంగెం

భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఎం సి పి ఐ యూ సంగెం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై, వివిధ గ్రామాల్లో వీధి లైటింగ్, విద్యుత్ అంతరాయం గురించి, మంచినీటి కొరత గురించి, మండలంలోని మోడల్ స్కూల్లో వంట రూమ్ సౌకర్యం గురించి, అంగన్వాడి బిల్డింగ్స్, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, శిథిల వ్యవస్థలో ఉన్న పాఠశాల భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మించుట కొరకు, ప్రభుత్వ పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ వసతుల కొరకు చర్యలు తీసుకోవాలని సంగెం మండల మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా బట్టి జన్మదిన వేడుకలు



పినపాక/ప్రజా స్వేచ్ఛ-

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పెద్దఎత్తున సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ యూత్ నాయకులు కురసా ఆనంద్ హాజరై కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 1365 కిలోమీటర్ల పాదయాత్ర తో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కీలక భూమిక పోషించారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, పినపాక మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు రమేష్, బోడ ఈశ్వర్, నవాతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజనాల శ్రీహరి





ప్రజా స్వేచ్ఛ-/వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొత్త సర్కారు కూడా కొలువుదీరనుంది. అయితే. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు టీపీసీసీగా రేవంత్ రెడ్డి చేసిన కృషితో పాటు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క కృషిని విస్మరించలేం. ఆయన చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పార్టీలో నూతనోత్సాహం నింపటంతో పాటు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లటంలో ప్రముఖ పాత్ర పోషించింది. అయితే. కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరుతున్న వేళ డిప్యూటీ సీఎంగా పదవి స్వీకరిస్తున్న భట్టి విక్రమార్క ప్రస్థానం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి శనివారం

హైదరాబాద్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు హృదయపూర్వక జన్మదిన

## అనాధ పిల్లలను చేరదీసిన బొల్లం శివ

**-10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి స్కూల్లో చేర్పించిన "బొల్లం శివ "**






ప్రజా స్వేచ్ఛ-/వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రి లేని ఇద్దరు పిల్లలు సాయి అద్విత్, శ్రీ శాన్వి ఇద్దరూ వారి అమ్మమ్మ గారైన ఓల్ల జ్యోతి దగ్గర ఉంటున్నారు వారిని బొల్లం శివ చేరదీసి కాశిబుగ్గలోని నేషనల్ హైస్కూల్ చైర్మన్ దూలం పవన్ తో బొల్లం శివ సిలువేరు శ్రీను మాట్లాడి పిల్లలకి అడ్మిషన్స్ ఫీజు లేకుండా జాయినింగ్ చేసుకోవడం జరిగింది.. బొల్లం శివ గొప్ప మనసుతో ఇద్దరు 4వ తరగతి యల్ కే జి ఇద్దరు పిల్లలకు సరిపడు బుక్స్ మరియు యూనిఫామ్ లకు సరిపడా డబ్బులు 10000 రూపాయలు స్కూలు కరస్పాండెంట్ కు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఇనుగుల బాబు,సిలువేరు శీను పాల్గొనడం జరిగింది....

## కల్యాణలక్ష్మి చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం/ప్రజా స్వేచ్ఛ- కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో 92 మంది కి చెక్కులు పంపిణీ చేశారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి డబ్బులను వృథా చేయకుండా అవసరానికి తగ్గట్టు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ అధికారులు . మండల, మున్సిపల్, గ్రామల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వర్కుట్ పల్లిలో బాలిక విద్యా దినోత్సవం ర్యాలీ

**-మహిళా సంఘాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం.**



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుట్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వర్కట్ పల్లి లో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమములో భాగంగా బాలిక విద్యా దినోత్సవంను పురస్కరించుకొని మహిళ సంఘాల ఆధ్వర్యంలో బాడిబాట ర్యాలీనిర్వహించనైనది. ప్రధానోపాధ్యాములు హనిప్ అహ్మద్ మాట్లుడుతూ బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలోచేర్పించాలని,బాలికల విద్య కొరకు పాఠశాలలో కల్పించే సౌకర్యాలను వివరించారు.ఈ కార్యక్రమములో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మెన్ మీసాల సంధ్య,నిర్మల ఉపాద్యాములు మహేశ్వర్,శ్రీనివాస్ స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ సీఐ మచ్చ శివకుమార్**





ప్రజా స్వేచ్ఛ- /వరంగల్ జిల్లా ప్రతినిధి:

పై అధికారుల ఆదేశాల ప్రకారం శనివారం రోజు వరంగల్ రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ మరియు కాశిబుగ్గ ఏరియాలలో ఉన్న అన్ని పాన్ షాపులలో మరియు కిరాణా షాపులలో తనిఖీ చేయడం జరిగింది. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాన్ షాప్ కిరాణా షాపు యజమానులను హెచ్చరించారు.

## ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలి టిడిపి రాష్ట్ర కార్యదర్శి చందా మధు



పినపాక/ప్రజా స్వేచ్ఛ-

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా కూడా రైతులకు ఇచ్చిన హామీలు (అన్ని వడ్లకు బోనస్, ఒకేసారి రుణమాఫీ, సీజన్ వారీగా రైతు భరోసా) మహాలక్ష్మి పథకం(మహిళలకు నెలకు 2500,)పెన్షన్ 4000 రూపాయలు ఇలా ముఖ్య మైన హామీలు నెరవేర్చాలని వందరోజుల పాలన వరకు అన్ని హామీలు నెరవేస్తామని చెప్పిన ప్రభుత్వం వాటిని నెరవేర్చాలని లేనిచో దీనిపై తెలుగుదేశం పార్టీ స్పందిస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

## మోత్కూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి : వార్డెన్ రమణారెడ్డి

ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉచిత ప్రవేశాల కోసం ఈ నెల 12 నుండి 30 తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారి యం రమణారెడ్డి కోరారు. 2024బి 25 విద్యా సంవత్సరానికి గాను 3వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న బాలురు ప్రవేశం కోసం ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం,రెండు ఫోటోలు తీసుకొనిరావాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఈ నెంబరుకు 9959646811 ఫోన్ ద్వారా సంప్రదించగలరని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మంచినీటి ట్యాంకర్లు పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్






**–లక్ష మంది సభ్యులతో వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు.**

నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ

జాతీయంగా, అంతర్జాతీయంగా లక్ష మంది సభ్యులతో వాసవీ మరియు వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ తెలిపారు. శనివారం సాయంత్రం నేరేడుచర్ల స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మానవ సేవే లక్ష్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారిని గుర్తించి ఆర్థిక చేయూతనందించడమే లక్ష్యంగా వాసవి క్లబ్ శాఖోప శాఖలుగా విస్తరించి లక్షలాదిమంది సభ్యులతో వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. వాసవి క్లబ్బులలో ఆర్య వైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉన్నప్పటికీ అన్ని సామాజిక వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. పలుమార్లు రాష్ట్రపతి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఏకైక క్లబ్ అని ఆయన ప్రశంసించారు. అంతకుముందు వాసవీ మరియు వనితా నూతన అధ్యక్షులుగా గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఐఇసి కీర్తన ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ పేరుతో రూ 80 వేల విలువచేసే పలు ప్రభుత్వ పాఠశాలలకు మంచినీటి ట్యాంకర్లు, వీధి వ్యాపారులకు గొడుగులు, నిరుపేద వృద్ధులకు చేతి కర్రలు, విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు సన్మానం చేశారు. తొలిసారిగా గవర్నర్ కాచర్ల కమలాకర్ ఐఈసి కీర్తనల రాక పురస్కరించుకొని బతుకమ్మలతో, కోలాట ప్రదర్శనలతో ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గెల్లా కృష్ణవేణి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ , డిస్ట్రిక్ట్ పిఆర్ ఓ రాయపూడి భవాని, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ , క్యాబినెట్ సెక్రటరీ వంగవీటి రమేష్, క్యాబినెట్ కోశాధికారి, కలకోట లక్ష్మయ్య, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పబ్బతి వేణుమాధవ్, జోన్ చైర్మన్ లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, మురారి శెట్టి రమేష్, ఊటుకూరు నటరాజ్, సోమప్ప దేవాలయ మాజీ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, సభ్యులు మాశెట్టి సైదయ్య, తడకమళ్ళ పరమేశం, నీలా రామ్మూర్తి దామెర సత్యనారాయణ, యూగా చిన శ్రీనివాసరావు, ఉప్పల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు విక్రయిస్తే అడ్డుకుంటాం ....

**– బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి. శేఖర్, పృథ్వి ప్రతినిధి కోడేరు, కొల్లాపూర్**

**–విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు సందర్శించాలి**

**– ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడిబందీగా అమలు చేయాలి చేయాలి**



ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి ,) జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ ఇతర సామాగ్రి కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయలు చేపడితే అడ్డుకుంటామని బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి. శేఖర్ అన్నారు విలేకరులతో మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యజమాన్యాలు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా తమ పాఠశాలల ఆవరణలో నే పాఠ్యపుస్తకాలు నోటు బుక్స్ ఇతర సామాగ్రిలు అధిక ధరలకు విక్రయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ముక్కు పిండి సొమ్ముచేసు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంఘటనపై జిల్లా విద్యా అధికారులు వెంటనే స్పందించి ప్రవేట్ పాఠశాలలో అక్రమ వ్యాపారాలను వెంటనే అరికట్టాలని కోరారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు

# దళిత స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి

**–అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షుడు మంగళపల్లి సుధాకర్**




తొర్రూరు ప్రజా స్వేచ్ఛ

తొర్రూరు పట్టణ కేంద్రంలో దళితుల సౌకర్యార్థం మంజూరు ఐన దళిత స్మశాన వాటిక పనులను త్వరితగతిన ప్రారంభించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంగళపల్లి సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దళిత స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి మాట్లాడుతూ దళిత స్మశాన వాటిక గురించి విచారణ చేసి పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంగళపల్లి సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజల సౌకర్యార్థం దళిత స్మశాన వాటిక మంజూరై నెలలు గడుస్తున్నప్పటికీ స్మశాన వాటిక పనులు ప్రారంభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మున్సిపల్ కార్యాలయంలో కూడా స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని... ఇప్పటికైనా వెంటనే స్మశానవాటిక పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు, సంఘం సభ్యులు ప్రకాష్, శ్రీకాంత్, ప్రతాప్, సురేష్, యాకన్న త్యాగరాజు, బ్రహ్మయ్య, హరీష్ తదితరులు ఉన్నారు.

# నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్ అగ్రికల్చర్ ఏఈ గా ఎంపిక

నూతనకల్– ప్రజా స్వేచ్ఛ



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్ శుక్రవారం విడుదల చేసిన అగ్రికల్చర్ ఫలితాల్లో ఏఈ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఏఈ ఉద్యోగాన్ని సాధించిన ఉమేష్ కు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్,రాజేశ్వరి, యశ్వంత్, మతిన్, వీరన్న, రాజేశ్వరి, మౌనిక, అనూష, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# గాదె వినయ్ రెడ్డి దాతృత్వం అభినందనీయం స్ఫూర్తిదాయకం

**–కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య**



తొర్రూరు –ప్రజా స్వేచ్ఛ

గాదె వినయ్ రెడ్డి గారి దాతృత్వం మరియు సేవలు అభినందనీయం స్ఫూర్తిదాయకం అని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య అన్నారు. కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అండగా వినయ్ రెడ్డి నిలిచారు వారు స్వయంగా హెచ్ఎం ను అడిగి పాఠశాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైనటువంటి స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ కంపాక్స్ బాక్స్ లు పెన్ పెన్సిల్ ఎరేజర్ వంటి పదివేల రూపాయల విలువచేసే సామాగ్రిని కొమ్మనపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వినయ్ రెడ్డి కొమనపల్లి తండాను ఆనుకొని ఉన్న సన్నూర్ గ్రామ వాస్తవ్యులు కావడం ఇక్కడి పేరెంట్స్ తో మాట్లాడి అదేవిధంగా ప్రధానోపాధ్యాయులను సంప్రదించి వారికి అవసరమైనటువంటి సామాగ్రిని పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హైదరాబాదు నుండి ఇక్కడికి వచ్చి ఈ రకంగా సహాయం చేయడం వినయ్ రెడ్డికి విద్య పట్ల మక్కువ వారి యొక్క దాతృత్వం ఎంత గొప్పదో అర్థమవుతుందని అన్నారు. మరి ఇలాంటి పెద్ద మనసున్న వారు అందించే అవకాశాలు అన్నింటిని అదేవిధంగా ప్రభుత్వం అందించేటువంటి సదుపాయాలను కూడా తల్లిదండ్రులు ఉపయోగించుకొని దూరపు కొండలు నునుపు అన్న చందంగా డబ్బులు ఖర్చు పెట్టి చదువు కొనుక్కోవడం కన్నా కొంత సమయం పిల్లల కోసం కేటాయించుకుని మన ఊరి బడిలోనే పిల్లలను చదివించుకుని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కదలి రావాలని తల్లిదండ్రుల అందర్నీ కోరారు. అదేవిధంగా బడి మనది బాధ్యత మనందరిదని తల్లిదండ్రుల యొక్క బాధ్యతను కూడా గుర్తు చేశారు ఈ సందర్భంగ తల్లిదండ్రులు కూడా తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను పంపిస్తామని అన్నారు. వినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని వారి ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పిల్లల మానసిక పరిస్థితులను భౌతిక పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులు పిల్లలకు ఒత్తిడి లేకుండా అనుకూలంగా బోధిస్తారని ప్రతి ఒక్క అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇంత మారుమూల ప్రాంతంలో డిజిటల్ బోధన జరగడం చాలా అభినందనీయం అన్నారు రాబోయే కాలంలో కూడా కొమ్మనపల్లి పాఠశాల పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్న తప్పకుండా సహాయం అందిస్తానని అన్నారు అనంతరం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తండావాసులు అందరూ కలిసి వినయ్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంగ్యా నాయక్, శ్రీనివాస్, బికు, జగన్, అంగన్వాడి టీచర్ సునీత, కౌసల్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

టేక్మాల్– ప్రజా స్వేచ్ఛ



టేక్మాల్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ టీ యు డబ్ల్యూ జే (ఐజేయు ) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్లు శనివారం పంపిణి చేయడం జరిగింది. పాఠశాలలోని 47 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కుసంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణి చేయడం చాలా గొప్ప నిర్ణయమని కొనియాడారు. ఇంత గొప్ప మనసుతో మల్కాపూర్ గ్రామంలోని పాఠశాలను మొదటగా ఎంచుకున్న పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని,ఆ భగవంతుడి ఆశీర్వాదలు వీరికి కలగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూజే ఐజేయు టేక్మాల్ మండల శాఖ అధ్యక్షుడు బోయిని యాదయ్య, గౌరవ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, పాత్రికేయులు కొండ రమేష్, భాగయ్య, టి యు డబ్ల్యూ జె టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ సభ్యులు వినయ్,పవన్, యాద గౌడ్ వెంకట్, శ్రీనివాస్, రాజు, అశోక్, సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సహదేవ్, ఉపాధ్యాయులు అమీరుద్దీన్, దుర్గయ్య, నరేష్, మల్కాపూర్ పంచాయతి కార్యదర్శి అనిత, అమ్మ ఆదర్శ కమిటీ, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగెలు పడి రెండు పాడి గేదెల మృతి..





**చిలిపిచేడ్ -ప్రజా స్వేచ్ఛ**

మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రానికి చేందిన మల్లుగల్ల సాయిలు అనే రైతుకు చెందిన రెండు పాడి గేదెలు గ్రామ శివారులో మేత మేస్తూ విద్యుత్ స్తంభం పై నుండి కింద పడి ఉన్న కరెంట్ తీగకు తగిలి మృతి చెందిన సంఘటన మండల కేంద్రములోచోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో గల వ్యవసాయ పొలాలలో రోజూ మాదిరిగా శనివారం తనకున్న మూడు గేదెలను మేతకు తీసుకు వెళ్లగా మేస్తున్న సమయంలో ప్రమాదశాత్తు రెండు గేదెలు మేతమేస్తూ వెళ్లి రాజన్నగారి వినోద్ రెడ్డి పొలంలో ఉన్న విద్యుత్ స్తంభం వద్దకు వెళ్ళగా మూడు రోజుల క్రితం గాలివానకు స్తంభం పై నుండి క్రింద పడిన తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.ఘటన స్థలానికి చేరుకున్న బాధితుడు సాయిలు తనకున్న రెండు పేద్ద గౌడి గేదెలు మృతి చెందడంతో తనకు జీవనాధారము కోల్పోయానని బోరున విలపించాడు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే గేదెలు మృతి చెందాయని బాధితుడు తెలిపాడు.రేండు గేదెల విలువ సుమారు రూ.1లక్ష 80 వేల వరకు ఉంటుందని,తనకున్న రేండు గేదెలు మృతితో తాను జీవనాధారం కోల్పోయానని ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

## వనన్య జన్మదిన వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నూతనకల్-ప్రజా స్వేచ్ఛ**

నూతనకల్ మండల కేంద్రంలో శనివారం బడి బాట కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందించారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థని నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు. నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలకు కంప్యూటర్లు మరుగుదొడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కరుణశ్రీ దంపతుల కుమార్తె వనన్య రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం సంపాదన ధ్యేయంగా రాష్ట్రాన్ని దోచుకుని తిన్నారని ఆయన అన్నారు ఇకనుండి టిఆర్ఎస్ పార్టీ ఉండదని ఆ పార్టీ కొద్ది రోజుల్లో బిజెపిలో విలీనం కాబోతుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి సంజీవరెడ్డి ,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ,ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ,సీనియర్ నాయకులు అశోక్ ,రెడ్డి కొంపల్లి మల్లారెడ్డి ,చురకంటి చంద్రారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ బస్తీలో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి-,ప్రజా స్వేచ్ఛ**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి లోనీ గజానన్ కో-ఆపరేటివ్ సొసైటీ లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. అందుకు వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో



జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని

అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు శ్రవణ్ కుమార్,భాను ప్రకాష్,సందీప్,రామ కృష్ణ, ఎనగేష్, కిరణ్, సంపత్, కరుణ,సారంగ ,ప్రసాద్ రావు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలికల విద్యా దినం



**వలిగొండ -ప్రజా స్వేచ్ఛ**

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా బాలికల విద్యా దినం పురస్కరించుకొని మహిళా సంఘాల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు అనీఫ్ అహ్మద్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని బాలికల విద్య కొరకు పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరించారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీసాల సంధ్య నిర్మల ఉపాధ్యాయులు మహేశ్వర్ శ్రీనివాస్ స్వప్న తదితరులు పాల్గొన్నారులరి

# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కేర్చుపల్లిగ్రామ రైతులు

**వలిగొండ -ప్రజా స్వేచ్ఛ**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కెర్చుపల్లి, వీర్లగడ్డ, వెలివేర్తి గ్రామ రైతులు మహేశ్వరం అంజయ్య బర్మ జంగయ్య మరి కొంతమంది రైతులు వలిగొండ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబరు 739 లో కేర్చుపల్లి దుర్గమ్మ గుడి నుండి జంగారెడ్డి పల్లి గ్రామముకు వెళ్లే నక్షబాట కొంతమంది దౌర్జన్యంగా సేద్యం చేసుకుంటున్నారని అందులో గునగంటి బాలరాజు మాజీ సర్పంచ్ నక్షబాటను ఆక్రమించుకొని సేద్యము చేసుకుంటున్నాడు. రైతులు పలు పర్యాయాలు అధికారులతో ప్రజాప్రతినిధులతో విన్నవించుకున్న విచారణ చేస్తలేరు. న్యాయం జరుగుతలేదు. ఈ నక్ష బాట ద్వారా దాదాపు 20 మంది రైతులు పొలాలకు



వెళ్లి వచ్చే ఈ బాట ఆనాటి నుండి ఉన్నది. ఇప్పుడు పూర్తిగా బంధు అయింది. గునగంటి బాలరాజు అతను నాలుగు దాపాలుగా 7 ఎకరాల 20 గుంటల భూమి ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్నాడు. నక్షబాట భూమి కాకుండా మరికొంత భూమిని ఆక్రమించుకున్నాడు. దయచేసి ప్రభుత్వ అధికారులు సర్వే చేయించి 30 ఫీట్ల వెడల్పుతో బాట ఉండేటట్లు హద్దురాళ్లు నాటించి రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని కనీసం ప్రభుత్వ భూములు ఉన్న నక్ష బాటను పునరుద్ధరింపజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి సత్తయ్య, లోడే మల్లయ్య, మద్దేల చంద్రయ్య, కంచి నరసింహ,కంచి అంజయ్య,కంచి స్వామి బల్గూరి ఐలమ్మ, బల్గురి నరేష్, బల్గూరి సుకునమ్మ, ఆకుల సత్తయ్య, గుండు సాయి చరణ్,బర్మ జంగయ్య ఆధ్వర్యంలో పాల్గొని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు.

## ఆర్థికసహాయం అందించినజిల్లా కార్యదర్శి

**గూడూరు -ప్రజా స్వేచ్ఛ**

గూడూరు మండలం మ హ బూ బా బా ద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జిల్లా అధ్యక్షులు జానారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే మరణించిన పగిడిపాల మల్లయ్య తల్లి. పగిడి పాల వెంకటమ్మ చనిపోగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని



పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించి 50 కిలోల బియ్యం అందజేసిన మహబూబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు ఈ కార్యక్రమం లో పాల్గొన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డిమహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాస మల్ల యాకయ్య. ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్.జిల్లా నాయకులు అరే%శీ% వీరస్వామి.కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు. రాస మల్ల రాములు. బుర్ర జోగయ్య. బుర్ర శ్రీనివాస్ రెడ్డి. నాగేల్లి వీరస్వామి.పానుగంటి వీరస్వామి. మండల శీను.తండా శ్రీహరి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి.

**-ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**

**జగిత్యాల ప్రతినిధి,-ప్రజా స్వేచ్ఛ**

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ జగన్మోహన్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక రకమైన సమస్యలతో నడుస్తున్నాయి ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే కనీస మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు గదులు మూత్రశాలలు




లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి అలాగే అటెండర్, స్కావెంజర్ స్లీపర్ వంటి పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్, ఉపాధ్యక్షులు మేకల సంజయ్,జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు,రాహుల్ జగిత్యాల రూరల్ అధ్యక్ష కార్యదర్శులు మచ్చ నితిన్, తోట రాజేష్, నాయకులు తరుణ్, సతీష్ ప్రేమ్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.

**-జిల్లా సంక్షేమ అధికారిని బి.వాణిశ్రీ.**
**-ఘనంగా 12వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం.**



**జగిత్యాల ప్రతినిధి, పృథ్వి న్యూస్ :**
వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జిల్లా సంక్షేమ అధికారిని బి.వాణిశ్రీ అన్నారు.శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 12 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ చట్టం ,పిలుపు మాస పత్రికలను జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ లు ఆవిష్కరించారు.16 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను,ఆరుగురు ఉత్తమ కుమారులను సన్మానించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం భవన నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.డివిజన్ ట్రిబ్యునల్ చైర్మన్,ఆర్డీవో పి.మధు సూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు,కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందించారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికుల కోసం జిల్లా ,డివిజన్ ,మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్,ఆనంద్ కుమార్ ,శ్రీనివాస్ లు రాష్ట్రంలో నెంబర్.వన్ గా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్ రావుఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,సఖి కౌన్సిలర్ శారద,ఐసిఎస్ బ్యాంకు మేనేజర్ ఆలేఖ్య, సీనియర్ జర్నలిస్టు మహేష్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు,రామ్ చంద్రం,సింగం భాస్కర్,,గంగం జలజ,పద్మ,దేవేంద్రమ్మ,బోబ్బాటి కరుణ,జిల్లా ,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల,వివిధ యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోలేదు..



**పృథ్వి న్యూస్ :జగిత్యాల**
ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోలేదని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ కేటగిరి జిల్లా స్థాయి సమావేశం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా నాయకురాలు వెన్న మహేష్ ,బాలే పద్మ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని దాదాపు లక్ష రూపాయల వరకు తీసుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. ఏఐటియుసి అనుబంధ సంఘం ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎటువంటి డబ్బులు తీసుకోవడం లేదని, ఇలా జరుగుతున్న ప్రచారాన్ని ఏఐటియుసి పూర్తిస్థాయిలో ఖండిస్తూ ఇలా ప్రచారం చేస్తున్న వారిపై, ఇలా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఇలాంటి వ్యక్తులు నమ్మవద్దని డబ్బులు ఇచ్చి మోసపోవద్దని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం తెలిపింది.ఈ కార్యక్రమంలో జ్యోతి,తిరుమలేష్, సంతోష్, చందు, సిపిఐ జిల్లా కార్యదర్శి, అఖిల భారత విద్యార్థి సంఘం నాయకులు అక్రమ్ పాల్గొన్నారు.

## రోడ్డుపై దొరికిన రూపాయలను పోలీసులకు అందజేసి ఆటో డ్రైవర్ల ఔదార్యం.



**జగిత్యాల ప్రతినిధి, పృథ్వి న్యూస్ :**
జగిత్యాల పట్టణంలో శనివారం పాత బస్టాండ్ సమీపంలో బైక్ పై వెళ్తున్న లెల్లెల బాలకృష్ణ జేబులోంచి 23 వేల ఒక వంద రూపాయలు పడిపోవడంతో వెనకాలనే వస్తున్న ఆటో డ్రైవర్లు గడ్డం శ్రీనివాస్, ఎండీ రిజ్వాన్ గమనించి ట్రాఫిక్ పోలీస్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న హెచ్ సి రాజమౌళి కి రూపాయలు అందచేశారు. వెంటనే బైక్ పై వెళ్లిన వారి వివరాలు తెలుసుకొని వారిని పిలిపించి పోయిన డబ్బులు రూ. 23 వేల ఒక వంద రూపాయలను లెల్లెల బాలకృష్ణ అందజేశారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల గడ్డం శ్రీనివాస్, రిజ్వాన్, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళిని ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం అభినందించారు.

## 75 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్/ పృథ్వి న్యూస్**
జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య అనారోగ్యంతో భాదపడుతుండగా చల్ గల్ బి అర్ ఎస్ నాయకులు ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరైన 75వేల రూపాయల ఎల్ ఓ సి ని శనివారం నర్సయ్య కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల జాయింట్ సెక్రటరీ బాలే చందు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా సత్యప్రసాద్ నియామకం



**జగిత్యాల ప్రతినిధి, పృథ్వి న్యూస్ :**
జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా బదిలీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం శనివారం 20 మంది ఐ ఏ ఎస్ లను బదిలీ చేయగా అందులో జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.పూర్వపు కలెక్టర్ యాస్మిన్ భాషా స్థానంలో నూతన జిల్లా కలెక్టర్ గా ఖమ్మంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ పనిచేస్తున్న బుధు మజ్జి సత్య ప్రసాద్ పదోన్నతి పై జగిత్యాల లో నియామకం అయ్యారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**-:ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.**



**జగిత్యాల ప్రతినిధి, పృథ్వి న్యూస్ :**
విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్ ఏర్పాటైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 ఆధ్వర్యంలో శనివారం జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షల మూల్యాంకనం కోసం కరీంనగర్ కు వెళ్లాల్సిన దూర భారం, వ్యయభారం తగ్గిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్రం పరిశీలనకు సమయం సరిపోకపోవడంతో వార్షిక పరీక్షల అనంతరం ఏర్పాటు కావలసిన మూల్యాంకన కేంద్రం సప్లిమెంటరీ పరీక్షల తర్వాత ఏర్పాటయిందని వివరించారు. ప్రభుత్వ కళాశాలలను సందర్శించి, వసతులను పరిశీలిస్తానని, విద్యార్థులు మరియు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## జి హెచ్ ఎం సి అధికారులచే సమీక్ష సమావేశం





**ఎల్బీనగర్ జూన్ 15/పృథ్వి ప్రతినిధి.**
ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జీ.హెచ్.ఏం.సీ.ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్ చే నిర్వహించిన సమావేశంలో ఎస్.ఎన్.డి.పీ.మరియు జీ.హెచ్.ఏం.సీ.అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మీరు నిర్మించిన ఎస్.ఎన్.డి.పీ.పనులు ఎంతో సత్ఫలితాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.దానికి మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మాణల వల్ల చాలా వరకు ముంపు సమస్యలు పరిష్కారం కావడం జరిగింది అని తెలిపారు. దాదాపు 70%పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు.ఇంకా కొన్ని డివిజన్ల నందు పూర్తి స్థాయిలో డ్రైన్స్ నిర్మాణం చేపడితే మాకు ఎంతో మేలు చేసిన వారు అవుతారు అని తెలిపారు.గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీ నందు వరదనీటి సమస్య పరిష్కారం చేయాలని,పక్క నియోజకవర్గం ఐ.ఎస్.సదన్.నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఇట్టి ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు.కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే హస్తినపురం డివిజన్ పరిధిలోని వందనపూరి కాలనీ నుంచి కె.కె.గార్డెన్స్ వరకు ట్రంక్ లైన్ పనులు త్వరగా చేపట్టాలని, పిండిపుల్లారెడ్డి కమన్ నుంచి ద్వారక తిరుమల కాలనీ వరకు మరియు వెంకటరమణ కాలనీ నుంచి సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని, మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా,హిమపురి కాలనీ మీదుగా మాన్సూరాబాద్ వీకర్ సెక్షన్ కాలనీ గుండా ప్రెస్ కాలనీ నుంచి డబల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న ట్రంక్ లైన్ ఔట్ లేట్ నందు కలపాల

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492